## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళు లర్పించిన అదన కలెక్టర్ బిఎస్ లత



జగిత్యాల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా ఆదన కలెక్టర్ బిఎస్ లత నివాళులర్పించారు బుధవారం జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో సహాయ బీసీ అభివృద్ధి అధికారి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ గౌడ సంఘ ప్రతినిధులు బీసీ ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల ప్రతినిధులు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్ బిల్లు సవరణ ఉపసంహరించాలి...

### టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



జగిత్యాల ఎప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) పెన్షన్లకు కోతలు పెట్టే కేంద్ర ప్రభుత్వ పెన్షన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాత పెన్షన్ దారులకు హాని చేసే బిల్లు ఉపసంహరించాలి అనే విషయంలో జిల్లా స్థాయి చర్చావేదిక నిర్వహించారు ఈ వేదికలో ప్రధాన వక్తగా టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 2025-2026 ఆర్థిక బిల్లులో భాగంగా లోక్ సభలో కేంద్రం ఆమోదింపజేసుకోవడం పాత పెన్షన్ దారులకు గొడ్డలి పెట్టుగా పేర్కొన్నారు పెన్షనర్లను పాత కొత్త పెన్షన్ దారులుగా విడదీయడం ఈ బిల్లులోని ముఖ్యవిషయమన్నారు ఈ బిల్లులోని సవరణల ద్వారా వేతన సవరణల ఫలితంగా వచ్చే లాభాలను వేతన కమిషన్ సిఫార్సులు అమలైన తేదీ తర్వాత పదవీ విరమణ పొందిన ఉద్యోగులకే వర్తిస్తాయి ఆ తేదీకి ముందు రిటైర్ అయిన పెన్షనర్లకు పేకమిషన్ చేసిన సిఫార్సు చేసిన లాభాలు వర్తించవు పెన్షన్ హక్కులు లాభాలు ఎవరికి వర్తించాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుంది పెన్షనర్లను పదవీ విరమణ తేదీ ఆధారంగా వేరు చేయడం ఆసమంజసమని గతంలో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని ఈ సవరణ బిల్లు ఆతీర్పును నిర్వీర్యం చేసేలా ప్రభుత్వంకు అధికారం కల్పిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు పెన్షన్లకు కోతలు పెట్టె కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లతో పాటు అఖిల భారత స్థాయిలో ఉద్యోగులు ఉపాధ్యాయులు ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు సంఘటితమై దేశ వ్యాప్తంగా సుదీర్ఘ ఉద్యమాన్ని సాగించాల్సిన పరిస్థితి రాకముందే ఈ పెన్షన్ సవరణ బిల్లును ఉపసంహరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ తరపున కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు ఈ చర్చావేదికలో సంధాన కర్తగా రిటైర్డ్ తహశీల్దార్ పిసి హన్మంత్ రెడ్డి పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి రాజేశ్వర్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం ధర్మపురి అధ్యక్షులు కండ్లే గంగాధర్ మెట్ పల్లి అధ్యక్షులు వి ప్రభాకర్ రావు మల్యాల అధ్యక్షులు ఎండి యాకూబ్ జిల్లా యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు

## అగ్ని వీర్ గా ఎంపికైన రామకృష్ణ కళాశాల విద్యార్థి



కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) స్థానిక రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బీకాం పూర్తి చేసుకున్న మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామానికి చెందిన కొడిమ్యాల శ్రీపాల్ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్నివీర్ ఫలితాలలో అగ్నివీరుగా ఎంపికయ్యారు ఈ సందర్భంగా శ్రీ పాల్ ను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ అధ్యాపక బృందం అభినందించారు

## నాకులమ్మ జాతర మహోత్సవం...

అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో గల నాగులమ్మ జాతర మహోత్సవం సందర్భంగా నాగులమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటి వెంకట్రావు మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు చీటీ స్వరూప వెంకట్రావు నాగులపేట మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురిలో కారు బీభత్సం..

### విద్యార్థుల పైకి దూసుకెళ్లిన కారు. ఇద్దరికీ స్వల్ప,మరొకరికి తీవ్ర







ధర్మపురి ఏప్రిల్ 02(వుదయం విలేకరి):కారు బీభత్సం సృష్టించిన ఘటన బుధవారం ధర్మపురి పట్టణం లో కాలేజ్ గ్రౌండ్ లో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో స్థానిక జ్యోతిబాపూలే రెసిడెన్షియ ల్ డిగ్రీ కాలేజ్ చెందిన ముగ్గురు విద్యార్థులు కుర్మా దాస్,వినయ్, ప్రేమదాస్ ల మీదకి అదుపుతప్పి కారు దూసుకు వెళ్లింది.ఇందులో ఒక విద్యార్థికి రెండు చోట్ల కాలు విరిగింది,ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు గమనించి గాయపడ్డ విద్యార్థు లను ఆసుపత్రికి తరలించారు. గ్రౌండ్ లో డ్రైవింగ్ నేర్చుకుంటున్న సంతోష్ అనే వ్యక్తి అజాగ్రత్త కారణంగా ప్రమాదం జరిగినట్లుగా తోటి విద్యార్థులు తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కుర్మదాస్ అనే విద్యార్థిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభం...

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 22వ వార్డు బిలాల్ పురాలో గల షాప్ నెంబర్ 32 లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు కూడా ధనికుల్లా సన్న బియ్యం తినాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు కావున లబ్ధిదారులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సన్నబియాన్ని తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నాయకులు అన్వర్ రిజ్వాన్ పాషా రియాజ్ చిట్యాల లక్ష్మీనారాయణ బలిజ శివ పసుల కృష్ణప్రసాద్ రియాజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్...

### అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత



జగిత్యాల ఏప్రిల్ 02 (వుదయం ) తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్ అని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత కొనియాడారు బుధవారం జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ లో "సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పాపన్న జయంతి వర్ధంతి లను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆదర్శనీయమన్నారు టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న స్ఫూర్తితో నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తమ ప్రభుత్వం పెట్టిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలననే డిమాండ్ తో ధర్నా చేయడం పట్ల టీ బీసీ జేఏసి తరపున కృతజ్ఞతలు తెలిపారు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు ఈకార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి సునీత ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత బండ శంకర్ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల ప్రతినిధులు జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు

మెట్ పల్లి ఏప్రిల్ 02 (వుదయం విలేఖరి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేశం షాప్ ల ద్వారా పేదల స్పందించే సన్నబియ కార్యక్రమాన్ని బుధవారం మెట్పల్లి మండలం మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. అనంతరం మెట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతన రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడి ఆఖరికి ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం సాహసోపేతమైనదన్నారు గత ప్రభుత్వం దొడ్డు బియ్యం ఇస్తే పేద ప్రజలు అమ్ముకునే వారిని సన్నబియ్యంతో పేద ప్రజల కడుపు నింపే కార్యక్రమం అన్ని ప్రభుత్వం చేపట్టడం హర్షనీయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బందీల కృష్ణమూర్తి పోడేటి రాజశేఖర్ గౌడ్, బందీల ఆనంద్ బండి వినయ్ పప్పుల రాజ్యం తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన రైసింగ్ స్కూల్ విద్యార్థులు...




కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) ఏకలవ్య హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐఐటి నెట్ ఫౌండేషన్ కోర్స్ పరీక్షల్లో రైసింగ్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిర్యాంకులు సాధించారు హైదరాబాద్ ఏకలవ్య వారు నిర్వహించిన 8వ తరగతి విద్యార్థిని దమ్మగీత ఐఐటీలో రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు సాధించింది పాఠశాల స్థాయి ఐఐటీలో మారుత్విక ప్రథమ ర్యాంకు సాధించింది పాఠశాల స్థాయి నెట్లో గుంటి మమత ప్రథమ ర్యాంకు సాధించింది వీరిని శ్రీ రామకృష్ణ మఠం అధ్యక్షులు బోదమయానంద స్వామి మెమొంటో మెడల్స్ తో సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జయప్రకాష్ నారాయణ విజయ్ రాగినేని లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిప్ప మోహన్ జి రమ్య తదితరులు పాల్గొన్నారు ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కుడేల రాజేంద్రప్రసాద్ ప్రిన్సిపాల్ లిఖిత సహనాజ్ అధ్యాపక బృందం అభినందించారు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట గొప్పవరం.

### పర్లపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.



ఏప్రిల్ 2 భూపాలపల్లి వుదయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పర్లపల్లి గ్రామంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలు మేరకు,మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో , గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకనపల్లి రమేష్ , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ పండు పేదల పాలిట గొప్ప వరమని అన్నారు. అదేవిధంగా పేదవారు తమ అనారోగ్య పరిస్థితుల వల్ల హాస్పిటల్లో చేరి చికిత్స పొందినప్పటికీ సరైనటువంటి పత్రాలు చూపించి సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధి పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో , చిట్యాల మార్కెట్ డైరెక్టరు కాంతాల సతీష్ రెడ్డి, మోత్కూర్ మల్లయ్య, పసునుటి సంపత్ , బసవోజు సత్యం, సంసాని ఐలయ్య, పంజా సదయ్య, దొమ్మటి అశోక్, ఈర్ల తిరుపతి, పాల్గొడం జరిగింది.

## పోగొట్టుకున్న పట్టా పాస్ బుక్ ను లబ్ధిదారుడు కు అందజేసిన ఫోటోగ్రాఫర్ సంఘం అధ్యక్షుడు శేఖర్



(గద్వాల ఏప్రిల్ 2 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా: గద్వాల పట్టణానికి చెందిన హబీబుల్లా (పుట్నాల బట్టి వ్యాపారి) కు సంబంధించిన పొలము పట్టా పాస్ బుక్కు బుధవారం ఉదయం కొత్త హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఫోటోగ్రాఫర్ శేఖర్ కు దొరకడంతో మల్దకల్ మండలం కు సంబంధించిన పట్టా పాస్ బుక్ కావడంతో ఆంధ్రప్రభ రిపోర్టర్ దామ లక్ష్మీనారాయణ సారథ్యంలో పోగొట్టుకున్న పట్టా పాసుబుక్కును ఫోటోగ్రాఫర్ సంఘం అధ్యక్షుడు శేఖర్ చేతుల మీదుగా లబ్ధిదారుడు కుమారుడు తావుల్ల కు ఆంధ్రప్రభ కార్యాలయంలో అప్పజెప్పడం జరిగింది.ఇందులో దామ లక్ష్మీనారాయణ, రిపోర్టర్ జాన్, పండ్ల జగదీష్, ఆర్ఎంపి డాక్టర్ గోపాల్ తదితరులు ఉన్నారు.

## సింగర్ యూస్ వాడితే చట్ట ప్రకారం చేయాలి



కోరుట్ల ఏప్రిల్ 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ ప్రత్యేక అధికారి అదన కలెక్టర్ బిఎస్ లత ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ సూచన మేరకు కోరుట్ల పట్టణంలోని కిరాణా షాపులు బేకరీలు ఇతర దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ స్వాధీన పరచుకొని సుమారు 11 వేల రూపాయల జరిమానా విధించడంతోపాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగల్ యూస్ ప్లాస్టిక్కు పూర్తిస్థాయిలో నిషేధించాలని లేనియెడల భారీ నిర్మాణాలు విధించడంతోపాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడిపొడి హానికర చెత్తగా వేరుచేసి షాపు వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యూ ఎం 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునున్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్ ఎన్విరాన్మెంట్ ఇంజనిర్ జి మహేష్ వార్డు ఆఫీసర్ జగదీష్ అనిల్ హేమంత్ మున్సిపల్ సిబ్బంది జవాన్లు తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడలకు ఎదగాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్



వెల్దండ ఏప్రిల్ 2 (వు దయం ప్రతి నిధి) మండల పరిధిలోని లింగారెడ్డి గ్రామంలో నిర్వహించిన ఎల్ పి ఎల్ 3 క్రికెట్ పోటీలలో గ్రామానికి చెందిన ఆగ్రో షూటర్స్ టీం మొదటి బహుమతి సాధించింది. మొదటి విజేత అగ్రోస్ షూటర్స్ టి కు రూ. 20116 నగదు బహుమతి, రెండో విజేత స్కై టీం లకు రూ . 10116 నగదు బహుమతి , షీల్డ్ లను కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ , గ్రామ మాజీ ఉప సర్పంచ్ అలీ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. ఓటమితో అధైర్య పడకుండా గెలుపు కోసం ముందడుగు వేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిజాముద్దీన్ , బద్రి యాదవ్, అఫ్రోజ్, లతీఫ్, షంషు, రసూల్, రషీద్ ,పవన్, జంగయ్య ,సంతూ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికీ 4వేలు ఆర్థిక సాహాయం.

గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు నేలమర్రి నాగరాజు.



ఖానాపురం ఏప్రిల్ 2 వుదయం ప్రతినిధి.మండలంలోని బుధరావుపేట గ్రామంలో ఇటీవలె అనారోగ్యంతో మరణించిన భాష్కాల సారయ్య కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి నాలుగు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు బిఆర్ఎస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు నేలమర్రి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని శాంతి కుమార్, రవి, బత్తిని నరసయ్య, బొల్లం వీరస్వామి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, వెంకన్న, విక్రం, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.